సంప్రతింపక తిన్నగా నాతోనే ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి వ్యవహారములు ఫైసలు చేసికొన ప్రార్థితులు.

వ.రా:—దుర్గుణ త్రిత్వము ద్వారా వ్యవహారము ఫైసలు చేయుటకు ప్రయత్నించిన అభ్యర్థి వివాహమునకు అర్హుడు కాడని స్థిరపరుపబడును.

## 5. కోర్టులు—తీర్పులు

## CASE LAW ON PRESUMPTIONS

(1) పోలీసు ఇన్స్పెక్టరుగాని, సబ్ ఇన్స్పెక్టరుగాని, ఒక ఊరునుండి మరియొక ఊరునకు బస్సుమీద వెళ్లు సందర్భమున వారు బస్‌లో నెక్కుటకు టిక్కెట్టు కొనలేదని Presumption లేదు.

25 గుడివాడ, లాజర్నల్ 261.

(2) విద్యాశాలలో సైన్సుపాఠము చెప్పు ఉపాధ్యాయుల యిళ్లలో నగపడెడి స్టవుపాయ్యిలున్నూ, గాజు గిన్నెలున్నూ, సదరు విద్యాశాలల ఆస్తియే అని Presumption లేదు.

23, రాజమండ్రి లావీక్లీ, 37.

(3) తండ్రీ, కొడుకూ కూడా, ఒక వూళ్లోనే ప్లీడరీ చేయునప్పుడు, యిద్దరికీ సరిపడేటట్టుగా యిద్దరికీ కలిసి యిద్దరిలో పాడుగైనవారి ఆదికి ఒకటే డ్రెస్సు కుట్టించినట్టు Presumption లేదు.

34, ఏలూరు లాజర్నల్, 651.

(4) తహసీల్దారులయింట్లో వాడుకునే నెయ్యి, కూరలు మొదలైన తినుబండారపు సరుకులు వారికి పట్లయిలమూలముగా వచ్చినవని Presumption లేదు.

12, తెనాలి లావీక్లీ, 67.

(5) జబ్బువిషయమై గాని, దెబ్బలతాలీకు గాయముల విషయమై గాని, డాక్టర్లు యిచ్చు సర్టిఫికేట్లలో యథార్థము లేదని Presumption లేదు.

44, విశాఖపట్నం, లావీక్లీ, 89.

## 6. రాక పోకలు

(1) ఫక్తు గ్లాజాగో వల్లు తాలూలలోనే విశేషలాభము సమకూర్చు సదుద్దేశ్యముతో వివేకం ఆనందరావు పంతులుగారు భార్యాసమేతులయి గ్లాజాగోమల్లులు చవుకగాం గొనుటకై తిన్నగా గ్లాసుగోకు నిన్ననే పయనమై పోయిరి.

(2) డచ్చీలు కొట్టుట నేర్చుకొనుటకు డచ్చివారి దేశమైన హాలండునకు వెళ్లినటువంటి కోతలపాటి వర నరసింహారావుగారు నేడే బొంబాయికి తిరిగివచ్చిరి.

(3) డాక్టరు టి. యస్. రావుగారు, నిన్న రాత్రి ౧౧ గంటలకు తిరువల్లిక్కేణి నుండి స్వంతకారులో బయలుదేరి గానసరస్వతి బిరుదాంకితయగు వి. పి. అమ్మాళ్ గారింటికి వెళ్లి తెల్లవారకముందే తిరువల్లిక్కేణికి మరల తిరిగి వచ్చిరి. డాక్టర్ రావుగారు సదరు అమ్మాళ్ గారింటికి వైద్యవిషయంలోనే వెళ్లినట్టు యింతవరకూ యిక్కడ నమ్ముచున్నారు

(4) శ్రీయుత బి. యస్. చౌదరి గారు పామఱ్ఱు నుండి విధ్వస్త్రయముచే బెజవాడలో యిటీవలనే స్థాపించబడిన కులాసా కాఫీహోటలులోని మైసూరు బోండాలను పుచ్చుకొనుటకై బెజవాడ బస్సుమీద నిన్న ఉదయముననే బెజవాడవెళ్లిరి

(5) తెనాలి తాలూకాకు చెందిన శ్రీయుత పి.టి. నాయుడు గారు అశ్వఘోష్ట్ర క్రాసింగు చేయించుకొనుటకు నిన్ననే, బొంబాయిలో "బార్బరస్" అనే ఓడ నెక్కి తిన్నగా అశ్వఘోష్టునకు పయనమై పోయిరి.

(6) లిబరల్ పార్టీకి చెందినవారిలో ముఖ్యుడనని ముక్తస్తాన్నటువంటిన్నీ, బొంతమూరు గ్రామము యొక్క "అభినవ గోఖలే" బిరుదాంకితులు అయినటువంటిన్నీ, శ్రీయుత స్వార్థపు రామారావుగారు, హిందూదేశమునకు రేపు అధినివేశస్వాతంత్ర్యం యిచ్చిన వెంటనే దగ్గర ఉండి కూడా బట్టించుకు సిద్ధామని పెద్ద నూటుకేసు సమేతుడయి నిన్ననే యింగ్లండునకు పయనమై పోయిరి.

## 13 ప్రెస్సుఫోటో బీరువా

మొదటి పటం:— మొన్న సాయంత్రం కాకినాడలో మంత్రుల గౌరవార్థం యిచ్చిన టీపార్టీకి ఆహ్వానము లేకయే దయచేసిన అతిథులు.

రెండవ పటం:— ఈ సంవత్సరము నేసినవందాలలో మొత్తముమీద రెండువేల రూపాయలు కన్న ఎక్కువ ఎగగొట్టిన లక్షాధికారులు మొన్న మద్రాసులో సమావేశమయిన సందర్భమున దీయబడిన గ్రూపుఫోటో.

మూడవ పటం:— మీాసమును క్రిందటలో చేర్పరిగవమును సంపాదించుటకై ఫ్రాన్సుదేశమునకేగిన శ్రీయుత టి. ఆర్. నాయుడుగారు పగం బి. యే., కేడే ఫ్రాన్సునుండి మద్రాసునకు తిరిగివచ్చిరి.

## 14. విచిత్ర ప్రభుత్వ గెజెటు

యిన్‌కంటాక్సు శాఖ:— పేటపాడు జిల్లా యిన్‌కంటాక్సు ఆఫీసరుగారైన పి. సుబ్బారావుగారికి వారి భార్యామణిగారియొక్క జొపోసవసందర్భమున మెడికల్ సర్టిఫికేటుమీద మార్చి 3 వ తారీకునుండి 3 రోజులు "సిక్కులీవు" యివ్వడమైనది.

అబ్కారిశాఖ:— అంబరపేటజిల్లాలో సర్కిలు యిన్స్పెక్టరుగారయిన ఆర్. టి. మొదలియారుగారి భార్యారత్నము కల్లు సారాయి స్వయముగా త్రాగుట మొదలిడి గవర్నమెంటు గారికి అబ్కారీరాబడి ఎక్కువ చేయుటకు స్వయముగా ప్రయత్నములు చేయుచున్నందున, ఆమెను ప్రోత్సాహపెట్టుటకు గవర్నమెంటువారు ఆమెభర్తగారిని కమీాషనరుగా నియమింపబడమైనది.

## 15. లోకల్ సెల్ఫు గవర్నమెంటు

(1) పొట్టూరు గ్రామమునందు పార్టీలు లేకదానివల్ల అల్లర్లు లేక ఉండుటనుబట్టి గవర్నమెంటువారు ఆగ్రామమునందు ప్రజలు అనాగరికులుగానున్నారని తెలిసికొని అక్కడ ఒకయూనియన్‌బోర్డును పెట్టుటకు నిశ్చయించినారు.

(2) పి. టి. సుబ్రహ్మణ్యంనాయుడుగారు మొద్దూరు తాలూకా బోర్డుమెంబరు బోర్డుమీాటింగులకు హాజరవలసిన సమయములయందు కారణాంతరములవల్ల తమ భార్యారత్నంగారిని ఒంటరిగా గృహమువందు వదలి వెళ్లుటకు యిష్టములేనట్లు తెలిపియున్నందున సదరు మెంబరుగారి భార్యారత్నంగారైన తులశెమ్మగారిని కూడ మొద్దూరు తాలూకాబోర్డు మెంబరుగా నియమింపడమైనది.

(3) వైద్యశాఖ:— డెందులూరు గ్రామములోని సబ్ అసిస్టెంటు సర్జనుగారికిన్ని వారిక్రింద పనిచేయుచున్న మంత్రసానిగారికిన్నీ రెండు నెలలబట్టి భేదాభిప్రాయములు బయలుదేరి ఆసుపత్రి సరిగా నడచుట లేనందున, గవర్నమెంటువారు సదరు సబు అసిస్టెంటుసర్జనుగారిని కల్లూరునకు ట్రాన్సుఫరుచేస్తూ డెందులూరు ఆసుపత్రిలో క్రొత్త డాక్టరుగారు వచ్చేవరకూ, సదరు ఆసుపత్రి కాంపౌండరుగారున్నూ మంత్రసానిగారున్నూ కలిసి పని చేస్తూండ వలసినదని ఆర్డరుచేయుడమైనది.

(4) ఆరోగ్యశాఖ:— ప్రెసిడెన్సీలో నీక్రింద చెప్పబడిన అంటువ్యాధులు దిగువ చెప్పబడిన జిల్లాలలో ఎక్కువగా జూలైమాసమునందు వ్యాపించినట్లు తెలియచున్నది:—

మద్రాసు:— లెజిస్లేటీవు కౌన్సిల్సులో "నిద్ర" అనే అంటువ్యాధి.

పశ్చిమగోదావరి:— కాఫీ హోటళ్లలో గ్రామఫోను ఉంచడం అనే వ్యాధి

తూర్పు గోదావరి:— విద్యార్థికులలో డబ్బు పెట్టి పేక ఆడుటయందు ఉత్సాహము.

కృష్ణా:— ధనికులే ఓట్లు వ్యవహారములలో జయము కాంచుట.

## 16. విచిత్రచట్టనిర్మాణచండశాసనసభ

(1) ఈసభయొక్క రాబోవుసమావేశమున ఈక్రింది తీర్మానమును గవర్నమెంటువారి స్నేహపూర్వమునకు చెందిన గౌరవనీయులగు శ్రీయుత జె. పి. నాయుడుగారు ఉపపాదించెదరని ఉద్యోగముకొరకై ఆయనను నమ్మికొని యున్న ఒక చిన్న పెద్దమనిషి మాకు తెలియజేయగా అది నిజమని నమ్ముచున్నాము:—

